## 24లోగా దరఖాస్తులు చేసుకోవాలి

ఎదులాపురం, జనవరి 21: ఉమ్మడి జిల్లాలో డిగ్రీ పాసైన అభ్యర్థులు గ్రూప్ 1,2,3,4 ఫౌండేషన్ కోర్సుల ఉచిత కోచింగ్‌కు ఈ నెల 24వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని డీబీసీడీవో కే.రాజలింగు ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 1వ తేదీ నుంచి ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభమవుతాయని తెలిపారు. గతంలో శిక్షణ తీసుకున్న అభ్యర్థులు దరఖాస్తు చేయవద్దన్నారు. అభ్యర్థుల ఆదాయ ధ్రువీకరణ పత్రం రూ.5లక్షల లోపు ఉండాలన్నారు. అభ్యర్థుల ఎంపిక విధానం రిజర్వేషన్, డిగ్రీ పరీక్షలో వచ్చిన మార్కుల ఆధారంగా ఉంటుందని తెలిపారు. ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన ఈనెల 27 నుంచి 30వ తేదీ వరకు నిర్వహిస్తామని పేర్కొన్నారు. వివరాల కోసం 08732 221280 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

## ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

ఆదిలాబాద్ రూరల్, జనవరి 21: శ్రీబాల రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠాపనను పురస్కరించుకొని ఆదిలాబాద్ పట్టణంలో ఆదివారం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సీతారాముల వేషధారణలో వేడుకల్లో పాలుపంచుకున్న విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలతో సందడి చేశారు. భక్తి గీతాలకు అనుగుణంగా ప్రదర్శనలు చేశారు.

## వేడుకలను జయప్రదం చేయాలి

ఎదులాపురం,జనవరి21: జిల్లాలో వచ్చే నెల 26వ తేదీన నిర్వహించే హిరాసుక జయంత్యుత్సవాలను జయప్రదం చేయాలని పర్ధాన్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మెస్రం మనోహర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పాత అంబేద్కర్ భవనంలో పర్ధాన్ సమాజ్ సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. దీనికి ఆయన హాజరై పలు విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆదివాసీ పర్ధాన్ సమాజ్ కుల గురువు హిరాసుక జయంతిని ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేశామన్నారు. ఈ సమావేశంలో ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు శంకర్ తులసీరామ్, హిరాసుక జయంతి నిర్వహణ కమిటీ అధ్యక్షుడు పూసం ఆనంద్‌రావ్, సభ్యులు గెడాం గంగారాం, దుర్వ నగేష్, ఆత్రం అనసూయ, సుభాష్, సిడాం రవి తదితరులు ఉన్నారు.

## రేపు రౌండ్ టేబుల్ సమావేశం

ఎదులాపురం, జనవరి 21: ఆదిలాబాద్ నుంచి ఆర్మూర్ వరకు రైల్వే లైన్ మంజూరు చేయాలని, సీసీఐ పరిశ్రమను తెరిపించాలని, విమానాశ్రయం నిర్మించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 23న రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు సీపీఎం జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో నిధులు కేటాయించాలని పేరొన్నారు. భవిష్యత్ పోరాటాని4కి సిద్ధం చేసేందుకు అన్ని రాజకీయ పార్టీల, ప్రజా సంఘాలు, సామాజిక సంఘాల నాయకులు, ట్రేడ్ యూనియన్లు, విద్యార్థులు, యువజన, మహిళా సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహి స్తామని తెలిపారు. ఈ సమావేశం ఉదయం 11 గంటలకు జిల్లా కేంద్రంలోని యాదవ సంఘ భవనంలో ఉంటుందన్నారు.

## మండల అధ్యక్షుడిగా కేశవ్‌రావు

ఉట్నూర్, జనవరి21: ఆదివాసీ పర్ధాన్ సంఘం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మండలాధ్యక్షుడిగా మెస్రం కేశవ్‌రావును ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆదివాసీల అభ్యున్నతికి కృషి చేస్తానని తెలిపారు. డివిజన్ అధ్యక్షుడు గేడాం నిరంజన్, ప్రధాన కార్యదర్శి ఆత్రం నారాయణ, కమిటీ సభ్యులు సంఘం పెద్దలు, మెస్రం శేష్ నారాయణ, సిడాం భీంరావు, కోట్నాక్ శంకర్, మడావి బాలాజీ, ఆత్రం వెంకటేశ్, పెందోర్ సంతోష్, మరప భీంరావు, కోట్నాక్ శ్యాం, గేడాం మహేశ్, ఆత్రం శేషు, సిడాం నిరంజన్, కుర్సెంగ నాందేవ్, మెస్రం నాగోరావు, గేడం అర్జున్, మెస్రం శ్రీకాంత్, ఆత్రం రమేశ్, కుంర మారుతి, పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.
NT-319418-AII

EDUCATION

★Admissions: రెగ్యులర్ & డిస్టెన్స్: డిగ్రీ, PG, B.Tech, M.Tech, D-Pharma, B.Pharma, B.Sc. (Agri.), B.Sc. (Nursing), B.Ed, B.Ped, MBA, MCA. Eligible for all Jobs. Ph: 8866977112, 339.
NT-319803-AII

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆదిలాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

# రాములోరికి ప్రత్యేక పూజలు

బోథ్, జనవరి 21: అయోధ్యలో సోమవారం జరగనున్న శ్రీరాముడి ప్రాణ ప్రతిష్ఠాపన సందర్భంగా ఆదివారం సోనాలలోని స్వచ్ఛ తీర్థ అభియాన్ కింద భక్తులు రామాలయాన్ని శుభ్రం చేశారు. అయోధ్యలో జరగబోయే బాలరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠాపన జరుగుతున్న నేపథ్యంలో సోనాల రామాలయంలో అంగరంగ వైభవంగా చేపడుతున్న కార్యక్రమం దేదీప్యమానంగా ప్రత్యక్ష వీక్షణ ఉంటుందని తెలిపారు. భజన కార్యక్రమాలు కూడా జరుగుతాయని, వేలాది మంది తరలివచ్చి రాముడి కరుణ కటాక్షం పొందాలని కోరారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు జీవీ రమణ, ప్రధాన కార్యదర్శి రామగిరి శ్రీనివాస్, పూజారి అఖిలేష్, భోజరాజు, మధుసూదన్, శ్రీనివాస్, జీ భూమారెడ్డి పాల్గొన్నారు.


భజనల్లో పాల్గొన్న భక్తులు


రామాలయాన్ని శుభ్రం చేస్తున్న భక్తులు

### హనుమాన్ చాలీసా పారాయణం

బోథ్, జనవరి 21: కౌఠ(బీ) హనుమాన్ మందిరంలో ఆదివారం భక్తులు హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. ఆంజనేయుడు, శ్రీరాముడిని కొలుస్తూ భక్తి గీతాలు ఆలపించారు.

### రామాలయాల్లో విశేష పూజలు

భీంపూర్, జనవరి21: అయోధ్యలో బాలరాముడి ప్రాణప్రతిష్ట నేపథ్యంలో సోమవారం భీంపూర్ మండలం కరంజి(టి), అర్లి(టి), అంతర్గాం రామాలయాలు సహా నిపాని, పిప్పల్‌కోటి గ్రామాల్లోని శ్రీవేంకటేశ్వరాలయాలలో విశేష పూజాకార్యక్రమాలు చేపట్టారు. అందులో భాగంగా ఆదివారం రాత్రి నుంచి భజనా కీర్తనలు ఆరంభించి సోమవారం రాత్రి వరకు కొనసాగించనున్నారు. శోభాయాత్ర ,మహా అన్నదానం నిర్వహిస్తున్నారు.

**ఉట్నూర్‌లో..**

ఉట్నూర్, జనవరి 21: ఉట్నూర్ మండల కేంద్రంలోని అంగడి బజార్ కాలనీలో అయోధ్య రామయ్య వద్ద పూజలో ఉంచిన అక్షింతలను ఆదివారం గడపగడపకూ అందించే కార్యక్రమం నిర్వహించారు. అక్షింతలకు మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులు మాట్లాడుతూ అయోధ్య ఆలయం ప్రారంభోత్సవం నాటికి గడపగడపకూ అక్షింతల పంపిణీ కార్యక్రమం ముగించేందుకు నిర్వహిస్తున్నామన్నారు.

## సైకిల్‌పై అయోధ్యకు చేరిన ఉట్నూర్ యువకులు

ఉట్నూర్, జనవరి 21: అయోధ్య రామయ్య మందిరం ప్రారంభాన్ని చూసేందుకు ఉట్నూర్ యువకులు సాహసం చేశారు. 22 రోజుల క్రితం మండలంలోని వేణునగర్‌కు చెందిన ఇద్దరు యువకులు కాత్లె భీమేశ్వర్, జాదవ్ రాజేశ్ సైకిల్‌పై అయోధ్యకు బయలుదేరారు. ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యకు ఆదివారం చేరుకున్నారు. మార్గమధ్యంలో గ్రామాల్లో సేద తీరుతూ తమ ప్రయాణం సాగిందని యువకులు పేర్కొన్నారు. ప్రజలు, యువకులు, హిందూ సంఘాల నాయకులు తమకు సహకారం అందించారని తెలిపారు. నేటి అయోధ్య ప్రారంభం అనంతరం రామయ్యను దర్శించుకొని తిరిగి ఉట్నూర్‌కు చేరుకోనున్నట్లు పేర్కొన్నారు.


అయోధ్యకు చేరుకున్న యువకులు

## విజయవంతం చేయాలి

తాంసి, జనవరి 21: అయోధ్యలో శ్రీరాముడి విగ్రహ ప్రతిష్ఠాపన సందర్భంగా పొన్నారి గ్రామంలో శోభాయాత్ర నిర్వహిస్తున్నట్లు వైస్ ఎంపీపీ ముచ్చ రేఖా రఘు, అభయ ఆంజనేయస్వామి కమిటీ అధ్యక్షుడు లింగన్న తెలిపారు. శ్రీరామాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం అన్నదానం చేయనున్నారు.

## 28న టాలెంట్ టెస్ట్


కరపత్రాలు విడుదల చేస్తున్న నాయకులు

ఎదులాపురం, జనవరి 21: తెలంగాణ ఆదివాసీ విద్యార్థి సంఘం టీఏజీఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 28న పదో తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు పూసం సచిన్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని సంఘ భవనంలో ఆదివారం టాలెంట్ టెస్ట్‌కు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 28వ తేదీన మావల లోని నలంద జూనియర్ కళాశాలలో పరీక్ష ఉంటుందన్నారు. విద్యార్థులలో పది పరీక్షలంటే భయం పోవాలనే ఉద్దేశంతోనే టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఆత్రం తనూష్, ఉపాధ్యక్షుడు ఆడ అర్జున్, నాయకులు మోహన్, దేవరావ్ తదితరులున్నారు.

## సమతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వధూవరుల పరిచయవేదిక

ఎదులాపురం,జనవరి21: సమతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని కొత్త అంబేద్కర్ భవనంలో వధూవరుల పరిచయవేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు అల్లూరి భూమన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బౌద్ధ ఉపాసకు లు, బౌద్ధ సంప్రదాయం ప్రకారం పెండ్లిళ్లు చేసుకోవాలన్నారు. పరిచయవేదిక ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. సభా అధ్యక్షుడు సత్యవాన్ చిక్టే, సమతా ఫౌండేషన్ అధ్యక్షుడు అనిల్ సాల్వే, కార్యదర్శి గేడాం అశోక్, నాయకులు నాందేవ్, సోనేరావు, రవీంద్ర, తదితరులున్నారు.


రాష్ట్ర డిప్యూటీ సెక్రటరీని సన్మానిస్తున్న ఎమ్మార్పీఎస్ జిల్లా కమిటీ సభ్యులు

## బీసీ గురుకులాల రాష్ట్ర డిప్యూటీ సెక్రటరీకి సన్మానం

ఇచ్చోడ, జనవరి 21: జిల్లా పర్యటనలో భాగంగా మండల కేంద్రంలో పాఠశాలల సందర్శనకు వచ్చిన బీసీ గురుకులాల రాష్ట్ర డిప్యూటీ కార్యదర్శి జీ తిరుపతిని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఆరెల్లి మల్లేశ్ మాదిగ ఆధ్వర్యంలో సభ్యులు సన్మానించారు. ఈ సందర్భంగా పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకెళ్తూ జిల్లా వ్యాప్తంగా బీసీ గురుకులాలకు సొంత భవనాలు లేక అద్దె భవనాల్లో ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. సరైన సౌకర్యాలు అందక ఇరుకు గదుల్లో విద్యనభ్యసిస్తూ ఇబ్బందులు పడుతున్న విద్యార్థుల సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయంపై సానుకూలంగా స్పందిస్తూ ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి విద్యార్థులకు న్యాయం జరిగే విధంగా వారికి సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి జన్నారపు సాయి మాదిగ, ఎంఎస్పీ నాయకులు మచ్చ గంగయ్య మాదిగ, మండలాధ్యక్షుడు చిట్టి రవి మాదిగ, పట్టణాధ్యక్షులు దుబ్బాక చందు మాదిగ, ఎంఎస్ఎఫ్ నాయకులు పసుల శ్రీకాంత్ మాదిగ, రేణిగుంట సురేశ్ మాదిగ, కార్యదర్శి కల్లేపల్లి మహేశ్ మాదిగ, ముదిగంపల్లి శ్రీను మాదిగ, దుబ్బాక పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యనందించడమే లక్ష్యం

- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

ఉట్నూర్ రూరల్, జనవరి 21: విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు అన్నారు. మండలంలోని లక్కారం గ్రామంలో మన ఊరు మనబడి, ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు రూ. కోటీ 17 లక్షలతో కొత్తగా నిర్మించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు విశాలమైన తరగతి గదులు, మరుగుదొడ్లు, అన్ని సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. విద్య, వైద్యం, వ్యవసాయంపై ప్రత్యేక దృష్టి సారించి సమస్యలు తీర్చేందుకు కృషి చేస్తానని హామీనిచ్చారు. పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణం, వసతులు, ఉపాధ్యాయుల కొరత వంటి సమస్యలపై నివేదిక తయారు చేయాలని కోరారు. పదోతరగతి వి ద్యార్థులకు ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాలని డీఈవోకు సూచించారు. పాఠశాల ఆవరణలో మొక్కను నాటారు. అనంతరం జంగుబాయి ఉత్సవాల పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాథోడ్ జనార్దన్, డీఈవో ప్రణీత, ఎంపీపీ పంద్ర జైవంత్‌రావు, ఇంజినీరింగ్ శాఖ ఎస్ఈ వెంకట్రావు, ఈఈ మహవీర్, డీఈ రమేశ్, ఏఈ లింగన్న, ఎంఈవో శ్రీనివాస్, ఉప సర్పంచ్ కోల సత్తన్న, ఎస్వో నారాయణ, ఎస్ఎంసీ చైర్మన్ సంధ్య, ప్రధానోపాధ్యాయుడు ఆశన్న, మాజీ సర్పంచ్ మర్సుకోల తిరుపతి, ఉపాధ్యాయులు శ్యాముల్, వీరయ్య, అల్ల కుమార్, శ్రీనివాస్, విజయ్, లింగగౌడ్, భూమన్న, గ్రామస్తులు పాల్గొన్నారు.


పాఠశాల భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు


లెనిన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న సీఐటీయూ నాయకులు

## లెనిన్ ఆశయ సాధన కోసం పోరాడుదాం

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్


ఎదులాపురం,జనవరి 21: లెనిన్ ఆశయ సాధన కోసం పోరాడుదామని సీఐటీయూ జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో లెనిన్ 100వ వర్ధంతి కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ముందుగా లెనిన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక చట్టాలను కాలరాస్తూ తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్‌ల రద్దు కోసం పోరాటాలు నిర్వహించాలన్నారు. కనీసం వేతనాలు, ఉద్యోగ భద్రత, పెన్షన్, ఇన్సూరెన్స్, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాల కోసం కార్మికవర్గం ఐక్యంగా ఉంటూ పోరాటాలు చేయాలని కోరారు. జిల్లా అధ్యక్షుడు బొజ్జ ఆశన్న, జిల్లా కమిటీ సభ్యులు ఆర్. సురేందర్, సభ్యులు పోచ్చన్న, అగ్గమల్ల స్వామి, దత్తు, కిరణ్, వినీత్ ఉన్నారు.

**సీపీఐ ఆధ్వర్యంలో..**

జిల్లా కేంద్రంలోని సీపీఐ ఆధ్వర్యంలో కామ్రెడ్ లెనిన్ 100వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. లెనిన్ చిత్రపటానికి సీపీఐ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్ర సమితి సభ్యురాలు ముడుపు నళిని రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కుంటాల రాములు, ఎస్. అరుణ్ కుమార్, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు గెడాం పొచ్చిరం, బీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు కమలే రాందాస్, పట్టణ నాయకులు ఎం. వెంకటస్వామి, తదితరులున్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

ఇంద్రవెల్లి, జనవరి 21: మండలకేంద్రంలోని అంబేద్కర్ భవనంలో విద్యార్థులకు అంబేద్క ర్ జీవిత చరిత్రపై ఆదివారం వ్యాసరచన పో టీలు నిర్వహించారు. మండలంలోని హెల్ప్ విల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రథమ బహుమతిగా రూ.3 వేలు, రెండో బహుమతిగా రూ. 2 వేలు, మూడో బహుమతిగా రూ. వెయ్యి అందించిట్లు తెలిపారు. అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల కమిటీ అధ్యక్షుడు సోన్‌కాంబ్లే మనోహర్, హెల్ప్ వీల్ ఫౌండేషన్ సిబ్బంది కాంబ్లే అతీశ్, బాబా, సూరజ్, దళిత సంఘాల నాయకులు రాజ్‌వర్ధన్, శివాజీ, సంతోష్, సత్యానంద్ దత్తా, తదితరులు పాల్గొన్నారు.


వ్యాసనరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

# ముగిసిన వాలీబాల్ పోటీలు

భీంపూర్,జనవరి21: భీంపూర్ మండలం గోముత్రి గ్రామ మాజీ సర్పంచ్ గుర్ల ఆశన్నయాదవ్ స్మారకంగా నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న వాలీబాల్ పోటీలు ఆదివారం ముగిశాయి . తెలంగాణ , మహారాష్ట్రకు చెందిన 32 జట్లు పాల్గొనగా గ్రామస్తులు అన్ని సౌకర్యాలు కల్పించారు. కిన్వట్ జట్టుకు మొదటి బహుమతి రూ.5001 , పార్వ జట్టుకు రెండో బహుమతి రూ.3001, తలమడుగు మండలం పల్లి (కే) జట్టు మూడో బహుమతి రూ. 2001, మాండ్వి జట్టు నాలుగో బహుమతి రూ.1001 గెలుచుకున్నాయి. వీరికి సర్పంచ్ నిమ్మ వేణుయాదవ్, నాయకులు గౌడి నారాయణ, బండి గజానన్, గుర్ల శేఖర్, తదితరులు బహుమతులు ప్రదానం చేశారు.


బహుమతి అందుకుంటున్న విజేత జట్టు

## ఘనంగా సంక్రాంతి మిలాప్


మనీషాను సన్మానిస్తున్న నిర్వాహకులు

ఎదులాపురం, జనవరి 21: సంక్రాతి సందర్భంగా బొందిలి రాజ్‌పూత్ సంఘం ఆధ్వర్యంలో మిలాప్ కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ద్వారకానగర్‌లోని యోగాభవన్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ రంగినేని మనీషా, జడ్పీ చైర్‌పర్సన్ చిట్యాల సుహాసిని రెడ్డి, స్థానిక వార్డు కౌన్సిలర్ ఆకుల ప్రవీణ్ హాజరయ్యారు. ముందుగా మహరాణా ప్రతాప్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహిళలకు వాయినాలు ఇచ్చారు. మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ మనీషా మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే యోగా భవనం నిర్మించినట్లు గుర్తుచేశారు. ఇలాంటి కార్యక్రమాలతో ఐక్యత పెరుగుతుందన్నారు. బొందిలి రాజ్ పూత్ సంఘం అధ్యక్షుడు స్వదీప్ సింగ్ ఠాకూర్, సభ్యులు విజయ్ సింగ్, జీఎస్ సతీశ్, కరణ్‌సింగ్, స్వరాజ్‌సింగ్, మహేందర్ తదితరులుఉన్నారు.

## సభ్యత్వ నమోదు

ఎదులాపురం,జనవరి21: రజక సంఘం పట్టణ కార్యవర్గ ఎన్నికలో భాగంగా చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమం ఆదివారం ప్రారంభమైంది. రజక సంఘం భవనంలోని అమ్మవారి విగ్రహానికి పూజలు చేసి అడహక్ కమిటీ సభ్యులు సభ్యత్వ నమోదు ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ ఫిబ్రవరి 5వ తేదీ వరకు సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందన్నారు. సభ్యత్వ నమోదు అనంతరం పట్టణ కమిటీని ఎన్నుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎం. సంతోష్, కొండూరు రాజేశ్వర్, అంజన్న, స్వామి, దేవిదాస్, జ్ఞానేశ్వర్, గంగాధర్, నరేందర్, రాజన్న, భూమన్న, శ్యామ్, పోశెట్టి తదితరులున్నారు.


కొత్తగా ఎన్నికైన సభ్యులు

## మండల కార్యవర్గం

ఇచ్చోడ, జనవరి 21: మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం మాల కుల సంఘం మండల నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా ఇదుల్ల శంకర్, అధ్యక్షుడిగా బొజ్జ లక్ష్మణ్, ఉపాధ్యక్షుడిగా గ్యాతం గంగయ్య, జనరల్ సెక్రటరీగా స్వామి, ట్రెజరర్‌గా బొజ్జ రాజ్‌కుమార్, సెక్రటరీగా మైల మహేశ్ కుమార్, మహిళా ఉపాధ్యక్షురాలిగా మైల సంధ్య, మహిళా సెక్రటరీగా ద్యవంత సత్యమ్మను ఎన్నుకున్నారు.


దేశ హితం కోసం ప్రతిజ్ఞ చేయిస్తున్న రాజుల్‌వార్ దిగంబర్‌జీ

## గొప్ప దేశభక్తులుగా తీర్చిదిద్దాలి

ఎదులాపురం,జనవరి21: విద్యార్థులను గొప్ప దేశభక్తులుగా తీర్చిదిద్దుతూ ఆర్ఎస్ఎస్ ఇందూర్ విభాగ్ ప్రతినిధి రాజుల్‌వార్ దిగంబర్ జీ అన్నారు. జిల్లా కేంద్రంలోని హౌసింగ్‌బోర్డ్ శిశుమందిర్ పాఠశాలలో తపస్(తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం) ఆధ్వర్యంలో కర్తవ్య బోధ్ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు దేశంపట్ల ప్రేమ, సామాజిక సేవ, బాధ్యతలపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. దేశ ఔన్నత్యం, సంస్కృతీసంప్రదాయాల ప్రాముఖ్యతను చిన్నప్పటి నుంచి విద్యార్థులకు నేర్పించాలని సూచించారు. అనంతరం తపస్ జిల్లా అధ్యక్షుడు సునీల్ చౌహాన్ మాట్లాడుతూ.. అఖిల భారతీయ శైక్షిక్ మహాసంఘ్ (ఏబీఆర్ఎస్ఎం) అనే జాతీయ సంఘానికి అనుబంధంగా పని చేస్తుందన్నారు. దేశహితం కోసం విద్య– విద్యాహితం కోసం ఉపాధ్యాయులు –ఉపాధ్యాయ హితం కోసం సమాజం సూత్రాల ఆధారంగా పనిచేస్తుందన్నారు. అనంతరం వృత్తి ధర్మం నిర్వహిస్తూనే దేశహితం కోసం పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వలబోజు గోపీకృష్ణ, మహిళా అధ్యక్షురాలు కుర్సెంగె జీజాబాయి, ఆర్థిక కార్యదర్శి బచ్చువార్ నారాయణ, నాయకులు గోమంత్ రెడ్డి, తొగరి ప్రకాశ్, రాజేశ్, వసంత్, కేశవ్‌రావు, ఈశ్వర్ సింగ్ తదితరులున్నారు.

## మాదాపూర్‌లో వైద్య శిబిరం


వైద్యశిబిరం నిర్వహిస్తున్న వైద్యులు

ఇచ్చోడ, జనవరి 21: మండలంలోని మాదాపూర్, తలమద్రి గ్రామాల్లో ఆదివారం పీఎం జన్మాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ డాక్టర్ సాగర్ 67 మందిని (తోటి కమ్యూనిటీ) పరీక్షించి, అవసరాన్ని బట్టి చికిత్స అందించారు. అలాగే 68 మంది సభ్యులు సికిల్ సెల్ పరీక్షలు నిర్వహించారు. ముగ్గురు గర్భిణులకు వివిధ పరీక్షలు చేశారు. ఎంఎల్‌హెచ్‌పీ శ్వేత, హెచ్ఎస్ ఉత్తమ్ సింగ్, హెచ్ఏ సుభాష్, ఏఎన్ఎం పార్వతి, సంగీత, పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న కళాకారులు

## ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన

ఇంద్రవెల్లి, జనవరి 21: మండల కేంద్రంలో నటరాజ్ కళాజాత బృందం ఆధ్వర్యంలో హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై ప్రజలకు ఆదివారం అవగాహన కల్పించారు. కళాకారులు నాటికలు, పాటలు పాడుతూ వ్యాధిపై అవగాహన కల్పించారు. వైద్యుల సూచనలు తప్పకుండా పాటించాలని పేర్కొన్నారు. రాష్ట్ర పరిశీలకులు నర్సింహ, కళాకారుల టీమ్ లీడర్ శ్రీధర్, కళాకారులు దత్తు, ఆనంద్‌రావ్, అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.


వినతి పత్రం అందజేస్తున్న ఉద్యోగులు

## సమస్యలు పరిష్కరించాలి

ఉట్నూర్,జనవరి21: ఐటీడీఏ పరిధిలో పనిచేస్తున్న నాలుగో తరగతి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుకు ఆ సంఘం గౌరవాధ్యక్షుడు కేబీసీ నారాయణ ఆధ్వర్యంలో ఆదివారం వినతిపత్రం సమర్పించారు. వేతనాలు నెలనెలా రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అలాగే ఉద్యోగ భద్రత, డిగ్రీ చదువుకున్న వారికి ఉద్యోగోన్నతులు, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరారు.